

పెద్దపల్లిలో మూసి ఉన్న దుకాణాలు

# పెద్దపల్లి బంద్ సంపూర్ణం

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్29: జమ్ముక్మకాశ్మీర్‌లోని పహల్గాం పర్యాటకులపై ఉగ్రదాడి అమానూష చర్య అని, పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన 28 మంది మృతుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి పట్టణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో కూరగాయల వ్యాపారులు, వర్తక సముదాయాలు, కిరాణ, పాన్, హోల్ సేల్ వ్యాపారులు, స్వీట్ హౌస్, అన్ని రకాల వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అన్ని పార్టీల నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహిచారు. బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు కలెక్టర్ కార్యలయంలో వినతి పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు విమల్ షారడా, సయ్యద్ మస్రత్, మంథని నర్సింగ్, బూర్ల లక్ష్మినర్సయ్య, కావేటి రాజగోపాల్, శ్రీకాంత్, మోహిద్, సదానందం, చంద్రమౌళి, పల్లే సదానందం, పర్శ సమ్మయ్య, సతీశ్, శ్రీకాంత్, అన్ని పార్టీల నాయకులు , కార్యకర్తలు , వర్తక, వ్యాపారులు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలం

రామగిరి, ఏప్రిల్ 29: సింగరేణి ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలత వ్యక్తం చేశారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో మంగళవారం ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఇందుకు ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం నాగేశ్వరరావు సానుకూలత వ్యక్తం చేసినట్లు ప్రాతినిధ్య సంఘం ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపినట్లు తెలిపారు. స్ట్రక్చర్ కమిటీ సభ్యులు రామారావు, సాయికృష్ణ, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, ఇంజనీర్ శేఖర్‌బాబు, అధికారులు వెంకటరమణ, రాజశేఖర్, చంద్రశేఖర్, సుదర్శనం, రాజేంద్రకుమార్ ఉన్నారు.

## డీఎంహెచ్‌వోను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ఏప్రిల్29: డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారిని బెదిరించి, భయాభ్రాంతులకు గురి చేసిన వారిపై, గోదావరిఖని మమత హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టీఏన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులతో కలిసి ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడారు. ఈనెల 26న డీఎంహెచ్‌వో విధి నిర్వహణలో భాగంగా గోదావరిఖనిలోని మమత హాస్పిటల్‌ను తనిఖీ చేశారని, అందులో అనుమతి లేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్‌ను గుర్తించి సీజ్ చేస్తుండగా, వైద్యులు, సిబ్బంది, ఇతర వ్యక్తులు కలిసి డీఎంహెచ్‌వోను భయభ్రాంతులకు గురి చేస్తూ చంపి వేస్తామని బెదిరించారని వివరించారు.ఆ దవాఖానలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆర్‌జే స్వాతిని సస్పెండ్ చేయాలని కోరారు. డాక్టర్ బీ అనిల్ కుమార్‌పైనా చర్యలు తీసుకుంటూ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా మెడికల్ కౌన్సిల్ బోర్డుకు సిఫారసు చేయాలని కోరారు. మహంకాళి స్వామి, రిసెప్షనిస్ట్ ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు వాణిశ్రీ, బీ శ్రీరాములు, కిరణ్ కుమార్, టీఎన్జీవో హెల్త్ ఫోరం అధ్యక్షుడు వీరగోని శ్రీనివాస్, టీజీవో హెల్త్ ఫోరం అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, రాష్ట్ర పారామెడికల్ ఆఫీసర్ల ఫోరం అధ్యక్షుడు దేవీ సింగ్, ఆర్‌బీఎస్‌కే వైద్యులు రమేశ్, రాజేష్, సాలమ్మ, దయామని, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి అవస్థలు

- రామగుండం బల్దియాలో అభ్యర్థుల ఆపసోపాలు
- నేటితో ముగియనున్న దరఖాస్తుల పరిశీలన



సర్టిఫికెట్ల పరిశీలనకు ఎండలో నిల్చున్న అభ్యర్థులు

కోల్‌సిటీ,ఏప్రిల్ 29: సబ్సిడీ రుణాలు దేవుడెరుగు...ప్రాణాలతో ఇంటికి వెళ్తే అదే పదివేలు అన్నట్లుగా మారింది.. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పరిస్థితి. మంగళవారం సైతం మహిళలు, యువతులకు తిప్పలు తప్పలేదు. ఒకవైపు ఎండ వేడిమి, ఉక్కపోతలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వారం నుంచి కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ అభ్యర్థులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నది. ఇందులో భాగంగా మంగళవారం దరఖాస్తుల పరిశీలనకు ఆయా బ్యాంకుల పరిధిలోని దరఖాస్తు దారులు తరలివచ్చారు. పిల్లాపాపలతో ఉదయాన్నే కార్యాలయానికి చేరుకున్న మహిళలు మాడు పగిలే ఎండలో సైతం రుణాల కోసం గంటల కొద్ది నిల్చోవాల్సి వస్తున్నది. కొందరైతే అలసి సొలసి టెంట్ల కింద కునుకుపాట్లు తీయక తప్పలేదు. ముచ్చెమటలు పట్టించే ఉక్కపోత, వేడితో మహిళలు, యువతులు తీవ్ర అవస్థలు పడ్డారు. గత్యంతరం లేక చీర కొంగులు, చున్నీలను నెత్తిపై కప్పుకొని ఎండ నుంచి రక్షణగా నిలబడాల్సి వచ్చింది. నిత్యం వేలాది సంఖ్యలో హాజరవుతున్న అభ్యర్థుల ఆగ్రహాన్ని నియంత్రించలేక సిబ్బంది సైతం అసహనానికి గురవుతున్నారు. ఒక్క రామగుండం కార్పొరేషన్‌లోనే దాదాపు 14వేల వరకు దరఖాస్తులు రాగా, వీరిలో ఎంతమందికి యూనిట్లు మంజూరు చేస్తారన్నది స్పష్టత లేదు. ఇక యూనిట్లు వస్తాయా?రావా? అని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా, బుధవారం నాటితో ఈ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ముగియనుంది. చివరగా రుణాల మంజూరుకు ఇంకెన్ని రోజుల గడువు పడుతుందో తెలియని పరిస్థితి ఉంది.

## ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి




డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు



ప్రశంసా పత్రం అందజేస్తున్న దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 28: విద్యార్థి దశనలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధనకు శ్రమిస్తే అన్ని విజయాలు సొంతం చేసుకోవచ్చని ట్రినిటీ విద్యాసంస్థల అధినేత, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ట్రినిటీ డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు హంగామా జరిగింది. ఈ వేడుకలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.రాంచందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

రామగిరి, ఏప్రిల్ 29: వచ్చే నె 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాజారెడ్డి పిలుపుని చ్చారు. ఈమేరకు ఆర్జీ–3 ఓసీపీ–2, ఏఎల్‌పీ లో బ్రాంచి కార్యదర్శి దొమ్మటి కొంరయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు కాలరాస్తూ 29న కార్మిక చట్టాలను రద్దు చేసి అమల్లోకి తెస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, లేదంటే కార్మిక వర్గానికి ఉరి తాళ్లని అన్నారు. బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్ మినహా అన్ని సంఘాలు, ఫెడరేషన్‌లు సమ్మెకు మద్దతుగా నిలబడుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, కుమార్, మహేశ్, అహ్మద్, ప్రభాకర్, వేణుగోపాల్, రమణారెడ్డి, రాయమల్లు, శ్రీనివాస్, కామేశ్వర్, రవికుమార్, సదానందం, తిరుపతి పాల్గొన్నారు.

## ఆర్‌ఎఫ్‌సీఎల్ లో కార్మికుల నిరసన



నిరసన తెలుపుతున్న కార్మికులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 29: కనీస వేతనాల పెంపు, బోనస్, అలవెన్స్‌లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం కర్మాగారం గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ సీజీఎం వచ్చి చర్చలు జరిపి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పోలీసుల జోక్యంతో సీజీఎం కార్యాలయంలో సీజీఎం యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. మే మూడో తేదీన కార్మికులతో సమావేశం ఏర్పాటుతో సమస్యలు పరిష్కరిస్తామని సీజీఎం హామీతో కార్మికులు నిరసన విరమించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ నాయకుడు అంబటి నరేశ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై కార్మిక శాఖ అధికార సమక్షంలో జరుగుతున్న చర్చలను ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం దాటవేత ధోరణిని అనుసరిస్తుందన్నారు. సమస్యలపై ఈ నిరసనతో సీజీఎం ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు కొమురన్న, రాంకీగౌడ్, అఫ్జల్, దేవయ్య, నియిమ్, నరేశ్, రవి, శ్రీనివాస్, రమేశ్, ప్రకాశ్, మహేందర్, సతీశ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Anjamma Boddu D/o Narsaiah (Old name), H.No. 11-6-92, Sundaraiahnagar, town&mandal Sircilla, Rajanna Sircilla. My name is going to be changed as Anjali Boddu W/o Bandameedi Narsimlu (New Name)
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189



నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

## నల్లబ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన

ముత్తారం, ఏప్రిల్ 29: డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారిపై ఆరోపణలను ఖండిస్తూ ముత్తారం వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడారు. ఇటీవల జిల్లాలోని ప్రైవేట్ వైద్యశాలల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లకు పర్మిషన్ తీసుకోవాలని డీఎంహెచ్‌వో ఆదేశించారన్నారు. దీనిని జీర్ణించుకోలేని ప్రైవేట్ దవాఖాన నిర్వాహకులు డీఎంహెచ్‌వోపై తప్పుడు, ఆరోపణలను చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

## బ్లాక్ బెల్ట్‌లో 'ఏ' గ్రేడ్ సాధించిన రంగయ్య

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 29 : హైదరాబాద్ నాగోల్‌లో ద మంకీ ఫీస్ట్ కుంగ్‌ఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ (ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్‌లో నీరుకుళ్లకు చెందిన పోగుల రంగయ్య సత్తా చాటినట్లు ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సీహెచ్. మధునయ్య తెలిపారు.బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో రంగయ్య సెకండ్ డాన్ 'ఏ' గ్రేడ్ సాధించాడు. పేద పిల్లలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తానని రంగయ్య తెలిపారు. గ్రాండ్ మాస్టర్ సీహెచ్. మధునయ్య, అలుగునూరి రాజారావు, సంకె రవీందర్, బచ్చాల అంజన్న, ఆసాది పురుషోత్తం, సుధాకర్, మధుకర్, మానుపాటి రాజయ్య, పి. మహేంద్రనాథ్ కుమార్, డి. నర్సయ్యలు ఈ సందర్భంగా రంగయ్యను అభినందించారు.

### విజయవంతం చేయండి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్29: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మునుపెన్నడు లేని విధంగా మే1న ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న వేసవి పాఠశాలలను వలంటీర్లు విజయవంతం చేయాలని ఎంఈవోలు మహేశ్, రమేశ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్‌లో వలంటీర్లకు వేసవి బడుల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వలంటీర్లుగా పని చేసిన వారికి గౌరవ వేతనం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని వేసవి బడులకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ సంపత్‌రెడ్డి, టీం లీడర్ సమీద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం లు నరెడ్ల సునీత, సత్యలక్ష్మి, కోటేశ్వర్‌రావు , సీఆర్పీలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె

రామగిరి,ఏప్రిల్ 29: స్టేట్ కో–ఆర్డినేటర్ కమిటీ పిలుపు మేరకు మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన సమ్మె మంగళవారం పదకొండో రోజుకు చేరుకుంది. ఎండ తీవ్రతలో సైతం సమ్మెను కొనసాగించారు. స్థానిక టీచర్ ఎమ్మెల్సీ మల్క కొంరయ్య సానుకూలంగా స్పందించి సంఘీభావం తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చారు.



సమ్మెలో పాల్గొన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## యువకుడి హత్య కేసు నిందితుల అరెస్టు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్29: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సోమవారం పొలం కుమార్ హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఏసీపీ గజ్జి కృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రి హత్య కేసు నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడించారు. పెద్దపల్లికి చెందిన పొలం కుమార్, ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన వేల్పుల సంతోష్ తొడళ్లుల్లు. ఈ క్రమంలో తన భార్య శైలజతో కుమార్ సన్నిహితంగా ఉంటున్నాడని సంతోష్ అనుమానించాడు. ఈ విషయమూ భార్య శైలజను సంతోష్ పలు మార్లు మందలించాడు. దీంతో శైలజ భయాందోళనకు గురై కుమారే తన వెంట పడతున్నాడని చెప్పింది. తన భార్య జోలికి రావొద్దంట సంతోష్ కుమార్‌ను హెచ్చరించినా వినలేదు. దీంతో ఎలాగైనా కుమార్‌ను అడ్డు తొలగించాలని సంతోష్ పథకం వేశాడు. సోమవారం 11 గంటల ప్రాంతంలో కుమార్‌కు ఫోన్ చేసి మాట్లాడుకునేది ఉన్నది వ్యవసాయ మార్కెట్‌కు రావాలని చెప్పాడు. కుమార్ కారులో మధ్యాహ్నం 1 గంటలకు ఏఎంసీకి వచ్చాడు. శైలజ దొంగతుర్తి నుంచి బస్సులో పెద్దపల్లికి చేరుకుంది. అక్కడి నుంచి సంతోష్ తన భార్యను బైక్‌పై ఏఎంసీకి తీసుకు వెళ్లాడు. మార్గ మధ్యంలో ఓ షాపులో కత్తి కొనుగొలు చేసి మార్కెట్‌కు చేరుకున్నారు. పథకం ప్రకారం ఇద్దరూ కలిసి దాదాపు 3 గంటల సమయంలో కుమార్‌తో గొడవపడ్డారు. అప్పటికే తన వెంట తెచ్చుకొన్న సంతోష్..కత్తితో కడుపులో పొడిచి చంపాడు. కుమార్ అక్కడి నుంచి పారిపోవడానికి యత్నిస్తుండగా క్రమంలో కత్తి శైలజకు తగిలి గాయం అయిందని, కుమార్ చనిపోలేదని బావించిన కింద పడివున్న కుమార్‌పై ఆక్రోశంతో సంతోశ్ పెన్‌తో పొడిచి పొడిచి పొట్టపై, కాలుపెట్టి తనున్నతున్న దృశ్యాలను సమీపంలోని కొందరూ సెల్ ద్వారా చిత్రీకరించడాన్ని గుర్తించిన సంతోశ్ ,శైలజలు అక్కడి నుండి పారిపోయారని పేర్కొన్నారు. పొలం కుమార్ భార్య అనిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా హత్య చేసిన నిందితులు దొంగతుర్తి ఇంటి వద్ద ఉన్నారనే సమచారంతో మంగళవారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఇక్కడ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ–2 మల్లేశ్‌లు ఉన్నారు.



జడ్జికి పుష్పగుచ్ఛం ఇస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

### జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 29 : ఇటీవల జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన సునీత కుంచలను కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రంగంపల్లిలోని జిల్లా కోర్టులో కలిసిన పూల మొక్కను జడ్జి సునీతకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

### క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సిలింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 29: సింగరేణి ఆర్జీ–1 పరిధిలోని అధికారులకు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ భహాల్‌లో యాజమాన్యం క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సిలింగ్ నిర్వహించింది. ఎన్,సీ,ఏ,బీ, ఓల్డ్ బీసీ టైప్ 21 క్వార్టర్లకు జరిగిన కౌన్సిలింగ్‌కు 10మంది అధికారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో హన్మంతరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అస్లాం, తదితరులు ఉన్నారు.

### ఏఐటీయూసీ గేట్‌మీటింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 29: జీడీకే 11ఇంక్లైన్‌లో మంగళవారం సింగరేణి గర్తింపు సంఘం ఏఐటీయూసీ గేట్‌మీటింగ్ జరిగింది. యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ–1 బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశంలు ఈ సందర్భంగా మాట్లాడారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌ను సింగరేణిలో అమలు చేయాలన్నారు. పెర్క్స్‌పై ఆదాయప పన్ను మినహాయింపు కోసం, సొంతింటి పథకం అమలు, మారుపేర్ల బాధితుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం, గుర్తింపు సంఘం సమావేశంలో చర్చించింది. .

**కనీస వేతనాల కోసం వినతి**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ–1 అధ్యక్షుడు ఎంఏ గౌస్ హైదరా బాద్‌లో కనీస వేతనాల సలహామండలి చైర్మన్ జనక్ ప్రసాద్, లేబర్ కమిషనర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఇక్కడ యూనియన్ ప్రధానకార్యదర్శి అక్బర్ అలీ, కనీస వేతనాల సలహామండలి సభ్యుడు ఎండీ యాసఫ్ ఉన్నారు.

### ఓదెల లో బంద్

ఓదెల, ఏప్రిల్29: జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో హిందువులే లక్ష్యంగా హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా ఓదెల లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బంద్ పాటించారు. గ్రామంలోని దుకాణాలు, హోటళ్లు స్వచ్ఛందంగా బంద్ చేసి, బంద్ లో పాల్గొన్నారు.

### ముగిసిన సర్టిఫికెట్ల పరిశీలన

మంథని, ఏప్రిల్ 29: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించారు. హెచ్‌డీఎఫ్‌సీ, యూనియన్, ఐసీఐసీ, తెలంగాణ గ్రామీణ బ్యాంకులతో పాటు ఇతర బ్యాంకులకు లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లు ఆయా బ్యాంకు అధికారులు పరిశీలించారు.

### నేడు సివిల్ రైట్స్ డే

ఎలిగేడు, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలో బుధవారం సివిల్‌రైట్స్ డే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బషీరొద్దీన్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, పోలీస్, అంబేద్కర్ సంఘం నాయకులు, కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సంబంధిత కాలనీలలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. గ్రామాలలో రెండు గ్లాసుల పద్ధతులను పూర్తిగా నిర్మూలించేందుకు సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ఎరువుల దుకాణాల తనిఖీ

ముత్తారం, ఏప్రిల్ 29: ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎరువుల దుకాణాలను మంథని ఏడీఏ అంజని మంగళవారం తనిఖీ చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అదే విధంగా ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ ను పరిశీలించారు. అనంతరం మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీఎం, పీఏసీఎస్‌ల సీఈవోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాల్లో నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని రికార్డులను సక్రమంగా మెయింటెన్ చేయాలని సూచించారు. రైతులకు ఇక్రయించిన విత్తనాలు, ఎరువులకు రశీదులు అందించాలన్నారు. ఇక్కడ ఏవో అనూష, ఏపీఎం దొమ్మటి పద్మ, పీఏసీఎస్ సీఈవో దాసరి ప్రసాద్, ఏఈవోలు మనీషా, శ్రీలేఖ, హారిక, సీసీ తిరుపతి పాల్గొన్నారు.

### ఎన్టీపీసీలో బంద్ సంపూర్ణం

జ్యోతినగర్, ఏప్రిల్ 29: ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఇచ్చిన బంద్ పిలుపు ఎన్టీపీసీ పట్టణంలో సంపూర్ణంగా జరిగింది. స్వచ్ఛందంగా వర్తక వ్యాపారులు, హోటళ్లు, తమ దుకాణాలను మూసివేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు.

### జేఎన్టీయూలో కమ్యూనిటీ వర్క్‌షాప్

రామగిరి, ఏప్రిల్ 29: బొగ్గు రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్‌పై మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం కమ్యూనిటీ వర్క్‌షాప్ జరిగింది. ఢిల్లీకి చెందిన ప్రజా విధాన సంస్థ స్వనితి ఇనిషియేటివ్, కామన్స్ కలెక్టివ్ సంయుక్తంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు. బొగ్గు నిక్షేపాల అంతం తర్వాత జీవనోపాధి అవకాశాలపై స్థానిక సమాజాలను చర్చలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా వర్క్‌షాప్ జరిగింది. స్వనితి ఇనిషియేటివ్‌కు చెందిన శ్రీరాం కొలసాని, సాయి చంద్ర ఆర్థిక వైవిధ్యీకరణ, స్థిరమైన జీవనోపాధి అవకాశాలపైచేసిన అధ్యయనానికి సంబంధించి ముఖ్య అంశాలను కార్యక్రమంలో హాజరైన వారితో పంచుకున్నారు. కామన్స్ కలెక్టివ్ నుంచి రాజశేఖర్, అభినవ మద్దతుతో కార్యక్రమం సాగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### లారీపై నుంచి పడి హమాలీ దుర్మరణం

ధర్మారం,ఏప్రిల్ 29: ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్లు లోడ్ చేస్తుండగా లారీని నడపటంతో దానిపై నుంచి పడి హమాలీ మేడవేని రాజేశం (57) దుర్మరణం చెందాడు. ఎస్ఐ లక్ష్మణ్, హమాలీలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన రాజేశం గత కొన్ని సంవత్సరాల నుంచి మార్కెట్ యార్డులో హమాలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం మార్కెట్‌లో పని చేయటానికి తోటి హమాలీలతో వచ్చాడు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో వడ్ల బస్తాలు లోడ్ చేసేందుకు రాజేశం లారీపైకి ఎక్కాడు. అదే సమయంలో డ్రైవర్ లారీని అజాగ్రత్తగా అకస్మాత్తుగా నడపడంతో రాజేశం కింద పడ్డాడు. ఈ ఘటనలో రాజేశం తల, ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి హమాలీలు అతనిని చికిత్స కోసం హుటాహుటినా కరీంనగర్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే రాజేశం పరిస్థితి చెందాడని నిర్ధారించారు. నిర్లక్ష్యంగా లారీని నడపడంతో తన భర్త రాజేశం మరణించాడని భార్య రాజేశ్వరి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కుర్మపల్లికి చెందిన లారీ డ్రైవర్ గుర్రాల మల్లేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. మృతుడికి కొడుకు,కూతురు ఉన్నారు. కాగా హమాలీ మరణించడంతో మంగళవారం ఒక రోజు మార్కెట్ యార్డులో హమాలీలు తూకం నిలిపి వేశారు.

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జేఏసీ వినతి

గోదావరిఖని, ఏప్రిల్ 29: సింగరేణిలో కార్మిక చట్టాలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిళి, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేశ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాథ్, టీసీకేఎస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీ రత్నకుమార్, రామస్వామి, దాముక లచ్చన్న, రవి, సమ్మయ్య, శంకర్, వాసుదేవరెడ్డి ఉన్నారు.

### వేతనాల కోసం కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన

రామగిరి, ఏప్రిల్ 29 : తమకు వేతనాలు పెంచి, 14 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్జీ–3 జీఎం ఆఫీస్ ఎదుట దర్నా నిర్వహించారు. ఆనంతరం డీవైపీఎం సుదర్శనంకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కార్మిక సంఘాల నాయకులు ఆకుల వెంకన్న, కోమ్ము మధునయ్య, సంగెం రాజు, రమేష్, రాజనర్సు, సంపత్, లింగయ్య, నర్సయ్య, మట్ట ఓదేలు, కనకలక్ష్మి, రేణుక, పద్మ, రాణి, తిరుమల, అరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

### స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, ఏప్రిల్ 29: పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులు మంగళవారం సెక్టార్ 2 సింగరేణి పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఆర్జీ–1 డీజీఎం పర్సనల్, పాఠశాల కరస్పాడెంట్ డీ కిరణ్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఆంగ్ల భాషపై మరింత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఉచితంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం స్వర్ణలత, ఉపాధ్యాయులు రేష్మ, కళ్యాణి, స్వప్న, రాణి, నాగరాణి ఉన్నారు.